క్లుప్తంగా

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



బోధన్‌టౌన్(బోధన్): పట్టణంలోని 37వ వార్డులో గురువారం సీసీ రోడ్డు పనులను బీజేపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మాసిని వినోద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మాట్లాడారు. 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.5 లక్షలతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించామని, పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టర్‌కు సూచించారు.

సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి

బాల్కొండ: గ్రామాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని హెడ్ కానిస్టేబుల్ సాయికుమార్ అన్నారు. గురువారం బాల్కొండ మండలం నాగాపూర్, బుస్సాపూర్‌లో పోలీస్ కమ్యూనిటీ అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలన్నారు.

జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు అంపైర్‌గా నడ్కుడవాసి



వేల్పూర్: పచ్చలనడ్కుడ గ్రామానికి చెందిన ఆశిల అనిల్ కుమార్ మేడ్చల్ జిల్లా బాచుపల్లిలో ప్రారంభమైన జాతీయ స్థాయి జూనియర్ కబడ్డీ పోటీలకు అంపైర్(టెక్నికల్ అఫీషియల్)గా నియమితులయ్యారు. రాష్ట్ర కబడ్డీ అసోషియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 5 వరకు 70వ జాతీయస్థాయి జూనియర్ కబడ్డీ పోటీలు జరుగనున్నాయి. ఈ పోటీలలో దేశంలోని నలుమూలల నుంచి క్రీడాకారులు హాజరవుతున్నట్లు అనిల్‌కుమార్ తెలిపారు. తమ గ్రామానికి చెందిన వ్యక్తి జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపైర్‌గా ఎంపికవ్వడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

కవులు, కళాకారులను గుర్తించడం అభినందనీయం

మాక్లూర్: కవులు, కళాకారులను గుర్తిస్తూ నంది అవార్డుకు బదులు గద్దర్ అవార్డులు ఇస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించడం పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకుడు, ప్రముఖ కళాకారుడు మదన్‌పల్లి ఎంపీటీసీ గోపూరు ఒడ్డెన్న గురువారం హర్షం వ్యక్తం చేశారు. గతంలో ఏ ప్రభుత్వాలు గుర్తించని విధంగా కవులు, కళాకారులపై సీఎం తీసుకున్న నిర్ణయంపై ఆనందంతో పాటు ప్రభుత్వంపై నమ్మకం కలుగుతుందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కవులు, కళాకారులను మాటలతో మభ్యపెట్టి వారి పేర్లపై పాటలు పాడించుకుంటూ చివరికి మోసం చేసిందని ఆరోపించారు.

సాఫ్ట్‌బాల్ క్రీడాకారిణికి సన్మానం



నవీపేట: జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలలో రాణిస్తున్న మండల కేంద్రానికి చెందిన మానికల్ల దీపను దుర్గాయూత్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానించారు. డిచ్‌పల్లి మండలంలోని ధర్మారం(బి) సాంఘిక సంక్షేమ వసతి గృహంలో విద్యనభ్యసిస్తున్న దీప ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ టోర్నీలో ఉత్తమ ప్రతిభ కనబరిచి, జాతీయ స్థాయికి ఎంపికైంది. ఈ సందర్భంగా పలువురు దీపతో పాటు తల్లిదండ్రులను అభినందించారు. ఆర్థిక సహాయం చేశారు సామాజికవేత్త భవంతి దేవిదాస్‌ను కూడా శాలువా, మెమొంటోలతో అభినందించారు. జనవికాస్ సేవా సంస్థ జిల్లా అధ్యక్షుడు తెడ్డు పోశెట్టి, నవీపేట సొసైటీ వైస్ చైర్మన్ దొంత ప్రవీణ్, మాజీ జెడ్పీటీసీ సాయిబాబాగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

బాల్కొండ మీదుగా సీఎం కాన్వాయ్

బాల్కొండ: బాల్కొండ మీదుగా సీఎం రేవంత్ రెడ్డి కాన్వాయ్ గురువారం ఆదిలాబాద్ జిల్లాలోని నాగోబాకు తరలి వెళ్లింది. మండల కేంద్రంలో సీఎం సెక్యూరిటీ సిబ్బంది ఓ హోటల్‌లో అల్పాహారం చేశారు. శుక్రవారం నాగోబా జాతరలో సీఎం కార్యక్రమం ఉండటంతో ముందు రోజే కాన్వాయ్ అక్కడి వెళ్తుందని సెక్యూరిటీ సిబ్బంది తెలిపారు.

వీరభద్ర స్వామి ఆలయ నిర్మాణ పనులు

నందిపేట్(ఆర్మూర్): మండల కేంద్రంలోని నంది గుడి ఆలయ ప్రాంగణంలో వీరభద్ర స్వామి ఆలయ నిర్మాణ పనులను గురువారం కేదారేశ్వర ఆశ్రమ వ్యవస్థాపకులు మంగిరాములు మహరాజ్ ప్రారంభించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులకు నగదు అందజేశారు. శివరాత్రి ఉత్సవాలకు ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అభివృద్ధి చేసి, అంగరంగ వైభవంగా శివరాత్రి ఉత్సవాలను జరుపుతామని ఆలయ కమిటీ చైర్మన్ మచ్చర్ల సాగర్ తెలిపారు. వైస్ చైర్మన్ కిషన్, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు నవీన్ పాల్గొన్నారు.

దర్జాగా కాలువల కబ్జా..!

- కాలువల అంచు వరకు సాగు చేస్తున్న రైతులు
- కాలువలకు ఇరువైపులా ప్రయాణించడానికి వీలులేని వైనం
- దృష్టి సారించని అధికార యంత్రాంగం



బాల్కొండ మండలంలో కాలువ అంచు వరకు దున్ని సాగు చేసిన పంట

బాల్కొండ: సాగునీటి సరఫరా చేయటానికి తవ్విన కాలువల భూమిని దర్జాగా కబ్జా చేసి సాగు చేసుకుంటున్నారు. గ్రామాల గుండా వెళ్లే కాలువ వద్ద కబ్జా చేసి ఇంటి నిర్మాణాలే చేపడుతున్నారు. అయినా అధికారులు పట్టించుకోవడం లేదు. కాలువను తవ్వే సమయంలోనే ఇరు వైపులా ప్రయాణించటానికి స్థలం కేటాయిస్తారు. ప్రధాన కాలువ అయితే కాలువ మధ్యలో నుంచి 20 మీటర్లు, ఉప కాలువ అయితే మధ్యలో నుంచి 15 మీటర్ల స్థలాన్ని కేటాయిస్తారు. కాని ప్రస్తుతం ఏ కాలువ అంచున చూసినా అడుగు స్థలం ఖాళీ లేకుండా ఉంది. కాలువ నిర్మాణం కోసం భూ సేకరణ చేపట్టినప్పుడే ఎక్కువ స్థలాన్ని కూడా సేకరిస్తారు. కాని అవేమి పట్టించుకోకుండా భూములను మొత్తం దున్ని పారేస్తున్నారు.

మొక్కలు పెంచటానికి..

గత ప్రభుత్వ హయాంలో మొక్కలను పెంచటానికి కాలువ భూములను వెలికి తీసే ప్రక్రియ చేపట్టింది. కానీ మధ్యలోనే ఆ ప్రక్రియకు ఫుల్‌స్టాప్ పడింది. కాలువ భూముల్లో మొక్కలు పెంచాలని, కొన్ని చోట్ల కందకాలు కూడా తవ్వారు కాని రైతుల నుంచి వ్యతిరేకత రావడంతో విరమించుకున్నారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ నుంచి నీటి సరఫరా చేయటానికి కాకతీయ కాలువ, వరద కాలువ, లక్ష్మి, సరస్వతి కాలువలను తవ్వారు. నిజాంసాగర్ కాలువలను కూడా పలు లిఫ్టుల నుంచి నీటి సరఫర కోసం వినియోగిస్తున్నారు. కాని ఏ కాలువ చూసినా ఏమున్నది గర్వ కారణం అన్నట్లు వెళ్లటానికి దారి కూడా లేకుండా పోయింది.

పరిహారం అందిందా..!

భూ సేకరణ చట్టం ప్రకారం భూములు కోల్పోయిన బాధితులకు పూర్తి స్థాయిలో పరిహారం అందిందా లేదా కూడ అధికారులకు తెలియని పరిస్థితి ఉంది. నిర్వాసితులు మాత్రం ఇప్పటి వరకు పూర్తి స్థాయిలో పరిహారం అందలేదని అంటున్నారు. అందుకే కాలువల అంచు వరకు సాగు చేసుకుంటున్నామని అంటున్నారు.

రికార్డులు ఉన్నాయా..?

కాలువల నిర్మాణానికి ముందు భూ సేకరణ చేపట్టారు. అందుకు సంబంధించిన అవార్డు కాపీలు కానీ, రికార్డులు కాని రెవెన్యూ కార్యాలయాలు, ఇరిగేషన్ కార్యాలయాల్లో భద్రంగా ఉన్నాయా అంటే చెప్పలేని పరిస్థితుల్లో అధికారులు ఉన్నారు. భూ సేకరణ జరిగింది కానీ ఎటు వైపు నుంచి ప్రారంభమై, ఎక్కడ ముగింపు జరిగిన సర్వే మ్యాప్‌లు లేవని తెలిసింది. దీంతో ఇరిగేషన్ అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టలేకపోతున్నారు. రెవెన్యూ కార్యాలయాల్లో ఒక్క ఫైల్ కూడా లేదని ఇరిగేషన్ అధికారులే అంటున్నారు. ఉన్నత అధికారులు స్పందించి కాలువల కబ్జాలను వెలికితీయాలని కోరుతున్నారు.

రికార్డులు లేవన్నారు

శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ నుంచి నీటి సరఫరా చేసే పలు కాలువల భూమి కబ్జాకు గురి కావడంతో రికార్డుల కోసం పలుమార్లు రెవెన్యూ అధికారులు అడిగా.. లేవన్నారు. భూమి కూడ కబ్జా కాకుండా చర్యలు తీసుకుంటున్నాం. ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లాం.
– సురేశ్, డిప్యూటీ ఈఈ, మైనర్ ఇరిగేషన్, బాల్కొండ

సమయపాలన పాటించని ఉద్యోగులు

- ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- పట్టించుకోని ఉన్నతాధికారులు



వర్ని ఎంపీడీవో కార్యాలయంలో ఉదయం 10.30 గంటలకు ఖాళీ కుర్చీల దర్శనం

వర్ని: వర్ని ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది నిర్లక్ష్యానికి ప్రతిరూపంగా తయారయ్యారు. ప్రతిరోజు 10:30 గంటలకు కార్యాలయానికి రావాల్సిన ఉద్యోగులు ఉదయం 11:30కు కానీ రావడం లేదు. గురువారం ఉదయం కార్యాలయానికి ఏ ఒక్క ఉద్యోగి కూడా సమయానికి రాకపోవడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనం. కార్యాలయ సిబ్బందిని సక్రమ మార్గంలో ఉంచాల్సిన ఎంపీడీవోతో పాటు సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్, ఉపాధి హామీ ఏపీఎం, పంచాయతీరాజ్ ఏఈతో సహా ఏ ఒక్క ఉద్యోగి కూడా సమయానికి రాలేదు. సమయపాలన పాటించరా అని కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ శంకర్‌ను వివరణ కోరగా సమయానికి రాకపోయినా పర్వాలేదు పని అయితే చేస్తున్నాం కదా.. మాకు ఏమైనా కార్లు ఉన్నాయా అన్న నిర్లక్ష్యపు సమాధానం ఇచ్చారు. ఉద్యోగులు సమయానికి రాకపోవడంతో పనుల కోసం వచ్చిన ప్రజాప్రతినిధులు, ప్రజలు గంటల తరబడి నిరీక్షించాల్సిన దుస్థితి నెలకొంది. సమయానికి రాకపోయినా వచ్చినట్లుగా, ఒకరోజు రాకపోయినా మరో రోజు హాజరు రిజిస్టర్‌లో సంతకాలు పెట్టుకోవడం ఉద్యోగులకు ఇక్కడ పరిపాటిగా మారింది.

మార్పు రావడం లేదు

మీటింగు, టెలీకాన్ఫరెన్స్ ఉండడం వల్ల కార్యాలయానికి ఆలస్యంగా వచ్చాను. సిబ్బంది కార్యాలయానికి ఆలస్యంగా వచ్చిన సంగతి తెలియదు. కార్యాలయ ఉద్యోగులకు ఇదివరకు ఎన్నిసార్లు చెప్పినా వారి ప్రవర్తనలో మార్పు రావడం లేదు. ఇక నుంచి ఆలస్యంగా వస్తే వారిని జిల్లా పరిషత్‌కు సరెండర్ చేస్తాను. – బషీరుద్దీన్, ఎంపీడీవో, వర్ని

తాగు నీటి ఎద్దడి నివారణ చర్యలు చేపట్టాలి



మాట్లాడుతున్న ఎంపీపీ సుకన్య



సమావేశంలో పాల్గొన్న అధికారులు, సభ్యులు

బాల్కొండ: రానున్న వేసవిలో తాగు నీటి ఎద్దడి నివారణ చర్యలు చేపట్టాలని మెండోరా ఎంపీపీ బురుకుల సుకన్య అన్నారు. గురువారం మెండోరా మండల పరిషత్ కార్యాలయంలో ఆమె అధ్యక్షతన మండల సర్వ సభ్యసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..వేసవిని దృష్టిలో పెట్టుకుని ముందస్తుగా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో ప్రత్యేక అధికారుల పాలన ప్రారంభమవుతుందన్నారు. అధికారులు అభివృద్ధికి సహకరించాలన్నారు. ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తుల వివరాల గురించి సభ్యులు అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో జెడ్పీటీసీ తలారి గంగాధర్, వైస్ ఎంపీపీ సరస్వతి, డీసీసీబీ డైరెక్టర్ శేఖర్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు బాబా, ఎంపీడీవో శ్రీనివాస్, తహసీల్దార్ సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

సమ్మె నోటీసు అందజేత



నోటీసు అందజేస్తున్న కార్మిక సంఘాల నేతలు

బోధన్‌టౌన్(బోధన్): కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 16న దేశ వ్యాప్త సమ్మెలో మున్సిపల్ కార్మికులు పాల్గొంటారని తెలుపుతూ ఐఎఫ్‌టీయూ, సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్‌కు సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల నాయకులు బి.మల్లేష్, శంకర్‌గౌడ్‌లు మాట్లాడారు. కార్మికులకు కనీసం వేతనం నెలకు రూ.25 వేలు, పెన్షన్ రూ.10 వేలు చెల్లించాలని, లేబర్ కోడ్స్, విద్యుత్ సవరణ బిల్లును రద్దు చేయాలన్నారు. ఉద్యోగ భద్రత, ఎంజీఎస్‌ఆర్‌జీపీ స్కీంను విస్తరించి రూ. 200 పెంచి రోజుకు కనీస వేతనం రూ.600 ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించడం ఆపాలని డిమాండ్ చేశారు.

వర్నిలో.. ఆశ కార్యకర్తలు



నోటీసు అందజేస్తున్న ఆశ కార్యకర్తలు

వర్ని: ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సమ్మెలో తాము కూడా పాల్గొంటామని ఆశ కార్యకర్తలు గురువారం మోస్రా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సూపర్ వైజర్ సాయమ్మకు ఇచ్చిన సమ్మె నోటీసులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి నన్నేసాబ్ మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం మహిళా కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వకుండా మోసం చేస్తోందన్నారు.ఆశా కార్యకర్తలు పాల్గొని గ్రామీణ బంద్ జయప్రదం చేయాలని కోరారు.

ఈ బడ్జెట్‌తో సామాన్యులకు నిరాశే



వేల్పూర్: పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ సామాన్యులను నిరాశ పరిచేలా ఉంది. కొత్త సంక్షేమ పథకం గురించి ప్రస్తావించలేదు. ఉద్యోగాల ప్రస్తావన లేదు. రైతులు, వ్యవసాయానికి ఉపయోగపడే విషయాలు లేవు.
– వేముల ప్రశాంత్‌రెడ్డి, బాల్కొండ ఎమ్మెల్యే


మండల సమాఖ్య ఉద్యోగుల జిల్లా కార్యవర్గం ఎన్నిక

డొంకేశ్వర్(ఆర్మూర్): మండల సమాఖ్య అకౌంటెంట్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, అటెండర్ల జిల్లా సంఘం నూతన కార్యవర్గం ఎన్నికైంది. జిల్లా అధ్యక్షుడిగా నందిపేట్‌కు చెందిన శ్రీకాంత్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యదర్శిగా యుగేందర్, కోశాధికారిగా లక్ష్మి, ఉపాధ్యక్షుడిగా అనిల్, సహాయ కార్యదర్శిగా శేషమ్మ, గౌరవ అధ్యక్షుడిగా నాగరాజులను ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గాన్ని డీఆర్‌డీవో చందర్‌నాయక్ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

టీఎస్ ఎంఈఎస్‌ఏ కార్యవర్గం..

ఆర్మూర్‌టౌన్: పట్టణంలో డివిజన్ ప్రభుత్వ ఉద్యోగులు(మైనార్టీ) తెలంగాణ స్టేట్ మైనార్టీ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్(టీఎస్ ఎంఈఎస్‌ఏ) ఎన్నికలు గురువారం నిర్వహించా రు. గౌరవ అధ్యక్షుడిగా అస్లం బిన్ మోసిన్, అ ధ్యక్షుడిగా మహమ్మద్ అశ్వఖ్ అహ్మద్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మహమ్మద్ సర్దార్, అసోసియేటెడ్ ప్రెసిడెంట్ మహమ్మద్ అబ్దుల్ మాలిక్, ప్రధాన కార్యదర్శిగా సయ్యద్ మాజిద్, కోశాధికారిగా మహమ్మద్ అబ్దుల్లా, వైస్ ప్రెసిడెంట్‌గా షేక్ ఆరిఫ్, నిజాముద్దీన్, జాన్ విల్సన్, సయ్య ద్ హైదర్, జాయింట్ సెక్రటరీగా మ్మహమ్మద్ సైఫ్ అలీ, బాబాలు ఎన్నికయ్యారు.

‘పది’లో మంచి ఫలితాలు సాధించాలి



సూచనలిస్తున్న బోధన్ ఆర్డీవో రాజా గౌడ్

రుద్రూర్: పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని బోధన్ ఆర్డీవో రాజాగౌడ్ ఆకాంక్షించారు. పోతంగల్ జిల్లా పరిషత్ పాఠశాలను గురువారం ఆర్డీవో సందర్శించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ.. ప్రభుత్వం పాఠశాలల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తోందని అన్నారు. విద్యార్థులు కష్టపడి కాకుండా..ఇష్టపడి చదవాలన్నారు. ఈ సంవత్సరం పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. ఆరోగ్యం, విద్యాభ్యాసం, సమాజంలో నడవడిక తదితర అంశాలపై విద్యార్థులకు అమూల్యమైన సూచనలు చేశారు. పరీక్షల సమయంలో విద్యార్థులు తీసుకోవలసిన మెలకువల గురించి వివరించారు. హెచ్ఎం సాయిలు, ఆర్ఐ సాయిలు, ఉపాధ్యాయులు వెంకటేశ్వర రెడ్డి, నిర్మల, మాణిక్యం, హన్మాండ్లు పాల్గొన్నారు.

సమస్యలపై పోరాడే వారిదే ఎర్ర జెండా

- సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పశ్య పద్మ



మాట్లాడుతున్న సీపీఐ నాయకులు

ఆర్మూర్: ప్రజా సమస్యలపై పోరాడే వారిదే ఎర్ర జెండా అని, సీపీఐ అలుపెరగని పోరాటాలు చేస్తోందని పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పశ్య పద్మ పేర్కొన్నారు. ఆర్మూర్ పట్టణంలోని ప్రెస్ క్లబ్‌లో గురువారం ఆమె మాట్లాడారు. కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రధాని నరేంద్ర మోదీ మతోన్మాద శక్తులను ప్రేరేపిస్తున్నారని ఆరోపించారు. ఆయన మోసపూరిత వాగ్దానాలు చేసి దేశ ప్రజలను నమ్మించి మోసం చేశారన్నారు. ప్రాణ త్యాగాలతో కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రా ష్ట్రాన్ని మాజీ సీఎం కేసీఆర్ అప్పుల కుప్పగా మార్చి పోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంత కు ముందు సీపీఐ నాయకులు కంజర భూమయ్య, పి.సుధాకర్, ఆరేపల్లి సాయిలు మాట్లాడుతూ.. ఆర్మూర్ పట్టణ కౌన్సిలర్లు అవిశ్వాసం అంటూ గ్రూప్ తగాదాలతోనే కాలం గడిపేస్తూ సమస్యలను గాలికి వదిలేశారని ఆరోపించారు.

సీపీఐలో చేరికలు..

సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పశ్య పద్మ ఆధ్వర్యంలో పచ్చల నడుకుడ గ్రామానికి చెందిన లక్ష్మి, నర్సయ్య, లక్ష్మణ్, శ్రీనివాస్, నరేష్, సత్యనారాయణ గౌడ్, నరేందర్, తదితరులు పార్టీలో చేరారు.

ముస్లింలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారు



ధర్నా కొనసాగిస్తున్న ముస్లిం మైనార్టీలు

ఆర్మూర్: ఆర్మూర్ మున్సిపాలిటీలో చైర్ పర్సన్ పండిత్ వినీతపై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గినట్లు అధికారులు ప్రకటించినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం వైస్ చైర్మన్ షేక్ మున్నుకు ఇన్‌చార్జి చైర్ పర్సన్ బాధ్యతలు ఇవ్వకుండా, చైర్ పర్సన్ ఎన్నికకు నోటిఫికేషన్ ఇవ్వకుండా ముస్లిం మైనార్టీలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తోందని ముస్లిం నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అంబేడ్కర్ చౌరస్తాలో చేపట్టిన ధర్నా గురువారం సైతం కొనసాగించారు. ముస్లిం కమిటీ పెద్దలు దీక్షలో ఉన్నవారికి పూల దండలు వేసి రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. కౌన్సిలర్లు ఇంతియాజ్ హుస్సేన్, అబ్దుల్ రహమాన్, అతిఖ్ ఉద్దీన్, ఫయాజ్, మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

మద్యం సేవించి వాహనాలు నడపొద్దు



ఆర్మూర్‌టౌన్: వాహనదారులు మద్యం సేవించి వాహనాలను నడిపి ప్రమాదాలకు గురికావద్దని ఎంవీఐ వెంకటస్వామి సూచించారు. పట్టణంలో జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా ప్రచార(రోడ్డు భద్రత వారోత్సవాల)ఆటోను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతిఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రయాణం చేయాలన్నారు. హెల్మెట్ లేకుండా, ఫోన్‌లో మాట్లాడుతూ వాహనాలు నడపవద్దని సూచించారు. కారు నడిపించే వారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని, మైనర్లకు వాహనాలు ఇవ్వద్దన్నారు.

మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలి

- చేపల వేటపై శిక్షణ ఇచ్చిన అధికారులు



ఎస్సారెస్పీ బ్యాక్ వాటర్ వద్ద మత్స్యకారులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

డొంకేశ్వర్(ఆర్మూర్): శ్రీరాంసాగర్ ప్రాజెక్టు బ్యాక్ వాటర్‌లో చేపల వేటకు వెళ్లే మత్స్యకారులు ప్రమాదాలకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని జిల్లా మత్స్యశాఖ అధికారి రాజనర్సయ్య అన్నారు. జాతీయ మత్స్య అభివృద్ధి బోర్డు, జిల్లా మత్స్య శాఖ సంయుక్త ఆధ్వర్యంలో డొంకేశ్వర్ మండల కేంద్రంలోని మత్స్యకారులకు గురువారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా రైతు వేదికలో పలు సూచనలు చేసిన అనంతరం ఎస్సారెస్పీ బ్యాక్ వాటర్ ప్రాంతంలో మత్స్యకారులకు ప్రాణ రక్షణ నైపుణ్యాలపై శిక్షణ ఇచ్చారు. చేపల వేటకు వెళ్లిన సమయంలో లైఫ్ జాకెట్లు తప్పకుండా ధరించాలని సూచించారు. ఒకవేళ ప్రమాదాలకు గురైతే వెంటనే ప్రథమ చికిత్స తీసుకోవాలన్నారు. తోటి మత్స్యకారుడిని కాపాడే సమయంలో రెస్క్యూ పరికరాలు తప్పక ధరించాలని, నీటిలో సాహసం చేయొద్దని సూచించారు. ప్రమాదవశాత్తు మత్స్యకారుడు మరణిస్తే బాధిత కుటుంబానికి బీమా వర్తిస్తుందని తెలిపారు. నీటిలో మాక్‌డ్రిల్ ద్వారా మత్స్యకారులకు శిక్షణ అందించారు. ఇందులో జాతీయ మత్స్య అభివృద్ధి బోర్డు అధికారి భార్గవి, మత్స్యకార సంఘ నాయకులు శ్రీనివాస్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

దత్తాత్రేయ బ్రహ్మోత్సవాలు ప్రారంభం



నందిపేట్ (ఆర్మూర్): మల్లారంలో దత్తాత్రేయ బ్రహ్మోత్సవాలు గురువారం ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాలు ఈనెల 8 వరకు జరుగుతాయని ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు. ప్రతిరోజు పారాయణం యజ్ఞం సత్యనారాయణ వ్రతాలు నిర్వహిస్తారని, చివరి రోజు యాగం, పూర్ణాహుతి, అన్నదానం కార్యక్రమం చేపట్టనున్నట్లు సభ్యులు చెప్పారు.

సినిమాలు | తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

స్క్రీన్-1 –	గుంటూరు కారం (తెలుగు) - 12.30, 7.00, 10.20 నా సామిరంగ (తెలుగు) - 3.50
స్క్రీన్-2 –	ఫైటర్ (హిందీ) 3డీ - 11.15, 2.50, 6.25, 10.00
స్క్రీన్-3 –	హనుమాన్ (తెలుగు)- 11.20, 2.40, 6.00, 9.20
స్క్రీన్-4 –	కెప్టెన్ మిల్లర్ (తెలుగు) - 12.50, 4.00, 10.30 హనుమాన్ (తెలుగు) - 7.10

వ్యాపారులు సిండికేట్ కాకుండా చర్యలు తీసుకోవాలి



మాట్లాడుతున్న రైతు నాయకుడు

బాల్కొండ: ఎర్ర జొన్న వ్యాపారులు సిండికేట్ కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఉమ్మడి నిజామబాద్ జిల్లా రైతు ఉద్యమ సమితి అధ్యక్షుడు బుల్లెట్ రాంరెడ్డి డిమాండ్ చేశారు. గురువారం ముప్కాల్ మండలం రెంజర్లలో ఆయన మాట్లాడారు. ఆరుగాలం శ్రమించి సాగుచేసిన ఎర్ర జొన్న పంటను కొనుగోలు చేయటానికి వ్యాపారులు సిండికేట్ అయ్యే ప్రమాదం ఉందన్నారు. క్వింటాలుకు రూ.5 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వ్యాపారులపై నిఘా పెట్టాలన్నారు. రాజేశ్వర్, గడ్డం శ్రీనివాస్, చిన్నారెడ్డి పాల్గొన్నారు.

సమాచారం పొందడం ప్రతి ఒక్కరి హక్కు



పెర్కిట్(ఆర్మూర్): ప్రభుత్వ శాఖల నుంచి సమాచారం కోరడం ప్రతి ఒక్కరి హక్కని సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది గటడి ఆనంద్ అన్నారు. మగ్గిడి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులకు సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆనంద్ మాట్లాడుతూ.. ప్రభుత్వ శాఖల్లో అవినీతిని రూపుమాపడానికి సమాచార హక్కు చట్టం ఆయుధంగా పని చేస్తుందన్నారు. అనంతరం ఎలా సమాచారం కోరాలో విద్యార్థులకు తెలియజేశారు. హెచ్ఎం హరిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వెదజల్లే పద్ధతి వరి సాగుతో లాభాలు



చిట్టాపూర్‌లో వరి పంటను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారి

బాల్కొండ: వెదజల్లే పద్ధతి వరి సాగుతో అధిక లాభాలు ఉంటాయని బాల్కొండ వ్యవసాయ అధి కారి మహేందర్‌రెడ్డి అన్నారు. గురువారం చిట్టాపూర్‌లో వెదజల్లె పద్ధతిలో సాగు చేసిన పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వెదజల్లే పద్ధతిలో కూలీల కొరతను అధిగమించవచ్చన్నారు. నారు మడి యాజమాన్యం, నాట్లు వేయటానికి అవసరమ్యే ఖర్చులు సుమారుగా ఐదు నుంచి రూ.8 వేలు ఆదా చేసుకోవచ్చన్నారు. 10 కిలోల విత్తనం ఎకరానికి సరిపోతుందని, ఈ పద్ధతిలో సాగు చేసిన వరి 10 నుంచి 15 రోజులుగా ముందుగా వస్తుందన్నారు. ఏఈవో నిహారిక పాల్గొన్నారు.

క్లుప్తంగా

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



బోధన్‌టౌన్(బోధన్): పట్టణంలోని 37వ వార్డులో గురువారం సీసీ రోడ్డు పనులను బీజేపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మాసిని వినోద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మాట్లాడారు. 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.5 లక్షలతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించామని, పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టర్‌కు సూచించారు.

సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి

బాల్కొండ: గ్రామాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని హెడ్ కానిస్టేబుల్ సాయికుమార్ అన్నారు. గురువారం బాల్కొండ మండలం నాగాపూర్, బుస్సాపూర్‌లో పోలీస్ కమ్యూనిటీ అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలన్నారు.

జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు అంపైర్‌గా నడ్కుడవాసి



వేల్పూర్: పచ్చలనడ్కుడ గ్రామానికి చెందిన ఆశిల అనిల్ కుమార్ మేడ్చల్ జిల్లా బాచుపల్లిలో ప్రారంభమైన జాతీయ స్థాయి జూనియర్ కబడ్డీ పోటీలకు అంపైర్(టెక్నికల్ అఫీషియల్)గా నియమితులయ్యారు. రాష్ట్ర కబడ్డీ అసోషియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 5 వరకు 70వ జాతీయస్థాయి జూనియర్ కబడ్డీ పోటీలు జరుగనున్నాయి. ఈ పోటీలలో దేశంలోని నలుమూలల నుంచి క్రీడాకారులు హాజరవుతున్నట్లు అనిల్‌కుమార్ తెలిపారు. తమ గ్రామానికి చెందిన వ్యక్తి జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపైర్‌గా ఎంపికవ్వడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

కవులు, కళాకారులను గుర్తించడం అభినందనీయం

మాక్లూర్: కవులు, కళాకారులను గుర్తిస్తూ నంది అవార్డుకు బదులు గద్దర్ అవార్డులు ఇస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించడం పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకుడు, ప్రముఖ కళాకారుడు మదన్‌పల్లి ఎంపీటీసీ గోవూరు ఒడ్డెన్న గురువారం హర్షం వ్యక్తం చేశారు. గతంలో ఏ ప్రభుత్వాలు గుర్తించని విధంగా కవులు, కళాకారులపై సీఎం తీసుకున్న నిర్ణయంపై ఆనందంతో పాటు ప్రభుత్వంపై నమ్మకం కలుగుతుందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కవులు, కళాకారులను మాటలతో మభ్యపెట్టి వారి పేర్లపై పాటలు పాడించుకుంటూ చివరికి మోసం చేసిందని ఆరోపించారు.

సాఫ్ట్‌బాల్ క్రీడాకారిణికి సన్మానం



నవీపేట: జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలలో రాణిస్తున్న మండల కేంద్రానికి చెందిన మానికల్ల దీపను దుర్గాయూత్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానించారు. డిచ్‌పల్లి మండలంలోని ధర్మారం(బి) సాంఘిక సంక్షేమ వసతి గృహంలో విద్యనభ్యసిస్తున్న దీప ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ టోర్నీలో ఉత్తమ ప్రతిభ కనబరిచి, జాతీయ స్థాయికి ఎంపికైంది. ఈ సందర్భంగా పలువురు దీపతో పాటు తల్లిదండ్రులను అభినందించారు. ఆర్థిక సహాయం చేశారు సామాజికవేత్త భవంతి దేవిదాస్‌ను కూడా శాలువా, మెమొంటోలతో అభినందించారు. జనవికాస్ సేవా సంస్థ జిల్లా అధ్యక్షుడు తెడ్డు పోశెట్టి, నవీపేట సొసైటీ వైస్ చైర్మన్ దొంత ప్రవీణ్, మాజీ జెడ్పీటీసీ సాయిబాబాగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

బాల్కొండ మీదుగా సీఎం కాన్వాయ్

బాల్కొండ: బాల్కొండ మీదుగా సీఎం రేవంత్ రెడ్డి కాన్వాయ్ గురువారం ఆదిలాబాద్ జిల్లాలోని నాగోబాకు తరలి వెళ్లింది. మండల కేంద్రంలో సీఎం సెక్యూరిటీ సిబ్బంది ఓ హోటల్‌లో అల్పాహారం చేశారు. శుక్రవారం నాగోబా జాతరలో సీఎం కార్యక్రమం ఉండటంతో ముందు రోజే కాన్వాయ్ అక్కడి వెళ్తుందని సెక్యూరిటీ సిబ్బంది తెలిపారు.

వీరభద్ర స్వామి ఆలయ నిర్మాణ పనులు

నందిపేట్(ఆర్మూర్): మండల కేంద్రంలోని నంది గుడి ఆలయ ప్రాంగణంలో వీరభద్ర స్వామి ఆలయ నిర్మాణ పనులను గురువారం కేదారేశ్వర ఆశ్రమ వ్యవస్థాపకులు మంగిరాములు మహారాజ్ ప్రారంభించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులకు నగదు అందజేశారు. శివరాత్రి ఉత్సవాలకు ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అభివృద్ధి చేసి, అంగరంగ వైభవంగా శివరాత్రి ఉత్సవాలను జరుపుతామని ఆలయ కమిటీ చైర్మన్ మచ్చర్ల సాగర్ తెలిపారు. వైస్ చైర్మన్ కిషన్, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు నవీన్ పాల్గొన్నారు.

దర్జాగా కాలువల కబ్జా..!

- కాలువల అంచు వరకు సాగు చేస్తున్న రైతులు
- కాలువలకు ఇరువైపులా ప్రయాణించడానికి వీలులేని వైనం
- దృష్టి సారించని అధికార యంత్రాంగం



బాల్కొండ మండలంలో కాలువ అంచు వరకు దున్ని సాగు చేసిన పంట

బాల్కొండ: సాగునీటి సరఫరా చేయటానికి తవ్విన కాలువల భూమిని దర్జాగా కబ్జా చేసి సాగు చేసుకుంటున్నారు. గ్రామాల గుండా వెళ్లే కాలువ వద్ద కబ్జా చేసి ఇంటి నిర్మాణాలే చేపడుతున్నారు. అయినా అధికారులు పట్టించుకోవడం లేదు. కాలువను తవ్వే సమయంలోనే ఇరు వైపులా ప్రయాణించటానికి స్థలం కేటాయిస్తారు. ప్రధాన కాలువ అయితే కాలువ మధ్యలో నుంచి 20 మీటర్లు, ఉప కాలువ అయితే మధ్యలో నుంచి 15 మీటర్ల స్థలాన్ని కేటాయిస్తారు. కాని ప్రస్తుతం ఏ కాలువ అంచున చూసినా అడుగు స్థలం ఖాళీ లేకుండా ఉంది. కాలువ నిర్మాణం కోసం భూ సేకరణ చేపట్టినప్పుడే ఎక్కువ స్థలాన్ని కూడా సేకరిస్తారు. కాని అవేమి పట్టించుకోకుండా భూములను మొత్తం దున్ని పారేస్తున్నారు.

మొక్కలు పెంచటానికి..

గత ప్రభుత్వ హయాంలో మొక్కలను పెంచటానికి కాలువ భూములను వెలికి తీసే ప్రక్రియ చేపట్టింది. కానీ మధ్యలోనే ఆ ప్రక్రియకు ఫుల్‌స్టాప్ పడింది. కాలువ భూముల్లో మొక్కలు పెంచాలని, కొన్ని చోట్ల కందకాలు కూడా తవ్వారు కాని రైతుల నుంచి వ్యతిరేకత రావడంతో విరమించుకున్నారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ నుంచి నీటి సరఫరా చేయటానికి కాకతీయ కాలువ, వరద కాలువ, లక్ష్మి, సరస్వతి కాలువలను తవ్వారు. నిజాంసాగర్ కాలువలను కూడా పలు లిఫ్టుల నుంచి నీటి సరఫర కోసం వినియోగిస్తున్నారు. కాని ఏ కాలువ చూసినా ఏమున్నది గర్వ కారణం అన్నట్లు వెళ్లటానికి దారి కూడా లేకుండా పోయింది.

పరిహారం అందిందా..!

భూ సేకరణ చట్టం ప్రకారం భూములు కోల్పోయిన బాధితులకు పూర్తి స్థాయిలో పరిహారం అందిందా లేదా కూడ అధికారులకు తెలియని పరిస్థితి ఉంది. నిర్వాసితులు మాత్రం ఇప్పటి వరకు పూర్తి స్థాయిలో పరిహారం అందలేదని అంటున్నారు. అందుకే కాలువల అంచు వరకు సాగు చేసుకుంటున్నామని అంటున్నారు.

రికార్డులు ఉన్నాయా..?

కాలువల నిర్మాణానికి ముందు భూ సేకరణ చేపట్టారు. అందుకు సంబంధించిన అవార్డు కాపీలు కానీ, రికార్డులు కాని రెవెన్యూ కార్యాలయాలు, ఇరిగేషన్ కార్యాలయాల్లో భద్రంగా ఉన్నాయా అంటే చెప్పలేని పరిస్థితుల్లో అధికారులు ఉన్నారు. భూ సేకరణ జరిగింది కానీ ఎటు వైపు నుంచి ప్రారంభమై, ఎక్కడ ముగింపు జరిగిన సర్వే మ్యాప్‌లు లేవని తెలిసింది. దీంతో ఇరిగేషన్ అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టలేకపోతున్నారు. రెవెన్యూ కార్యాలయాల్లో ఒక్క ఫైల్ కూడా లేదని ఇరిగేషన్ అధికారులే అంటున్నారు. ఉన్నత అధికారులు స్పందించి కాలువల కబ్జాలను వెలికితీయాలని కోరుతున్నారు.

రికార్డులు లేవన్నారు

శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ నుంచి నీటి సరఫరా చేసే పలు కాలువల భూమి కబ్జాకు గురి కావడంతో రికార్డుల కోసం పలుమార్లు రెవెన్యూ అధికారులు అడిగా.. లేవన్నారు. భూమి కూడ కబ్జా కాకుండా చర్యలు తీసుకుంటున్నాం. ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లాం. – సురేశ్, డిప్యూటీ ఈఈ, మైనర్ ఇరిగేషన్, బాల్కొండ

సమయపాలన పాటించని ఉద్యోగులు

- ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- పట్టించుకోని ఉన్నతాధికారులు



వర్ని ఎంపీడీవో కార్యాలయంలో ఉదయం 10.30 గంటలకు ఖాళీ కుర్చీల దర్శనం

వర్ని: వర్ని ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది నిర్లక్ష్యానికి ప్రతిరూపంగా తయారయ్యారు. ప్రతిరోజు 10:30 గంటలకు కార్యాలయానికి రావాల్సిన ఉద్యోగులు ఉదయం 11:30కు కానీ రావడం లేదు. గురువారం ఉదయం కార్యాలయానికి ఏ ఒక్క ఉద్యోగి కూడా సమయానికి రాకపోవడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనం. కార్యాలయ సిబ్బందిని సక్రమ మార్గంలో ఉంచాల్సిన ఎంపీడీవోతో పాటు సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్, ఉపాధి హామీ ఏపీఎం, పంచాయతీరాజ్ ఏఈతో సహా ఏ ఒక్క ఉద్యోగి కూడా సమయానికి రాలేదు. సమయపాలన పాటించరా అని కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ శంకర్‌ను వివరణ కోరగా సమయానికి రాకపోయినా పర్వాలేదు పని అయితే చేస్తున్నాం కదా.. మాకు ఏమైనా కార్డు ఉన్నాయా అన్న నిర్లక్ష్యపు సమాధానం ఇచ్చారు. ఉద్యోగులు సమయానికి రాకపోవడంతో పనుల కోసం వచ్చిన ప్రజాప్రతినిధులు, ప్రజలు గంటల తరబడి నిరీక్షించాల్సిన దుస్థితి నెలకొంది. సమయానికి రాకపోయినా వచ్చినట్లుగా, ఒకరోజు రాకపోయినా మరో రోజు హాజరు రిజిస్టర్‌లో సంతకాలు పెట్టుకోవడం ఉద్యోగులకు ఇక్కడ పరిపాటిగా మారింది.

మార్పు రావడం లేదు

మీటింగు, టెలీకాన్ఫరెన్స్ ఉండడం వల్ల కార్యాలయానికి ఆలస్యంగా వచ్చాను. సిబ్బంది కార్యాలయానికి ఆలస్యంగా వచ్చిన సంగతి తెలియదు. కార్యాలయ ఉద్యోగులకు ఇదివరకు ఎన్నిసార్లు చెప్పినా వారి ప్రవర్తనలో మార్పు రావడం లేదు. ఇక నుంచి ఆలస్యంగా వస్తే వారిని జిల్లా పరిషత్‌కు సరెండర్ చేస్తాను. – బషీరుద్దీన్, ఎంపీడీవో, వర్ని

తాగు నీటి ఎద్దడి నివారణ చర్యలు చేపట్టాలి



మాట్లాడుతున్న ఎంపీపీ సుకన్య



సమావేశంలో పాల్గొన్న అధికారులు, సభ్యులు

బాల్కొండ: రానున్న వేసవిలో తాగు నీటి ఎద్దడి నివారణ చర్యలు చేపట్టాలని మెండోరా ఎంపీపీ బురుకుల సుకన్య అన్నారు. గురువారం మెండోరా మండల పరిషత్ కార్యాలయంలో ఆమె అధ్యక్షతన మండల సర్వ సభ్యసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..వేసవిని దృష్టిలో పెట్టుకుని ముందస్తుగా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో ప్రత్యేక అధికారుల పాలన ప్రారంభమవుతుందన్నారు. అధికారులు అభివృద్ధికి సహకరించాలన్నారు. ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తుల వివరాల గురించి సభ్యులు అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో జెడ్పీటీసీ తలారి గంగాధర్, వైస్ ఎంపీపీ సరస్వతి, డీసీసీబీ డైరెక్టర్ శేఖర్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు బాబా, ఎంపీడీవో శ్రీనివాస్, తహసీల్దార్ సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

సమ్మె నోటీసు అందజేత



నోటీసు అందజేస్తున్న కార్మిక సంఘాల నేతలు

బోధన్‌టౌన్(బోధన్): కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 16న దేశ వ్యాప్త సమ్మెలో మున్సిపల్ కార్మికులు పాల్గొంటారని తెలుపుతూ ఐఎఫ్‌టీయూ, సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్‌కు సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల నాయకులు బి.మల్లేష్, శంకర్‌గౌడ్‌లు మాట్లాడారు. కార్మికులకు కనీసం వేతనం నెలకు రూ.25 వేలు, పెన్షన్ రూ.10 వేలు చెల్లించాలని, లేబర్ కోడ్స్, విద్యుత్ సవరణ బిల్లును రద్దు చేయాలన్నారు. ఉద్యోగ భద్రత, ఎంజీఎస్ఆర్‌జీఏ స్కీంను విస్తరించి రూ. 200 పెంచి రోజుకు కనీస వేతనం రూ.600 ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించడం ఆపాలని డిమాండ్ చేశారు.

వర్నిలో.. ఆశ కార్యకర్తలు



నోటీసు అందజేస్తున్న ఆశ కార్యకర్తలు


వర్ని: ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సమ్మెలో తాము కూడా పాల్గొంటామని ఆశ కార్యకర్తలు గురువారం మోస్రా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సూపర్ వైజర్ సాయమ్మకు ఇచ్చిన సమ్మె నోటీసులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి నన్నేసాబ్ మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం మహిళా కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వకుండా మోసం చేస్తోందన్నారు.ఆశా కార్యకర్తలు పాల్గొని గ్రామీణ బంద్ జయప్రదం చేయాలని కోరారు.

ఈ బడ్జెట్‌తో సామాన్యులకు నిరాశే



వేల్పూర్: పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ సామాన్యులను నిరాశ పరిచేలా ఉంది. కొత్త సంక్షేమ పథకం గురించి ప్రస్తావించ లేదు. ఉద్యోగాల ప్రస్తావన లేదు. రైతులు, వ్యవసాయానికి ఉపయోగపడే విషయాలు లేవు. – వేముల ప్రశాంత్‌రెడ్డి, బాల్కొండ ఎమ్మెల్యే

'పది'లో మంచి ఫలితాలు సాధించాలి



సూచనలిస్తున్న బోధన్ ఆర్డీవో రాజా గౌడ్

రుద్రూర్: పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని బోధన్ ఆర్డీవో రాజాగౌడ్ ఆకాంక్షించారు. పోతంగల్ జిల్లా పరిషత్ పాఠశాలను గురువారం ఆర్డీవో సందర్శించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ.. ప్రభుత్వం పాఠశాలల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తోందని అన్నారు. విద్యార్థులు కష్టపడి కాకుండా..ఇష్టపడి చదవాలన్నారు. ఈ సంవత్సరం పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. ఆరోగ్యం, విద్యాభ్యాసం, సమాజంలో నడవడిక తదితర అంశాలపై విద్యార్థులకు అమూల్యమైన సూచనలు చేశారు. పరీక్షల సమయంలో విద్యార్థులు తీసుకోవలసిన మెలకువల గురించి వివరించారు. హెచ్ఎం సాయిలు, ఆర్ఐ సాయిలు, ఉపాధ్యాయులు వెంకటేశ్వర రెడ్డి, నిర్మల, మాణిక్యం, హన్మాండ్లు పాల్గొన్నారు.

మండల సమాఖ్య ఉద్యోగుల జిల్లా కార్యవర్గం ఎన్నిక

డొంకేశ్వర్(ఆర్మూర్): మండల సమాఖ్య అకౌంటెంట్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, అటెండర్ల జిల్లా సంఘం నూతన కార్యవర్గం ఎన్నికైంది. జిల్లా అధ్యక్షుడిగా నందిపేట్‌కు చెందిన శ్రీకాంత్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యదర్శిగా యుగేందర్, కోశాధికారిగా లక్ష్మి, ఉపాధ్యక్షుడిగా అనిల్, సహాయ కార్యదర్శిగా శేషమ్మ, గౌరవ అధ్యక్షుడిగా నాగరాజులను ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గాన్ని డీఆర్‌డీవో చందర్‌నాయక్ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

టీఎస్ ఎంఈఎస్‌ఏ కార్యవర్గం..

ఆర్మూర్‌టౌన్: పట్టణంలో డివిజన్ ప్రభుత్వ ఉద్యోగులు(మైనార్టీ) తెలంగాణ స్టేట్ మైనార్టీ ఎంప్లాయీస్ సర్వీస్ అసోసియేషన్(టీఎస్ ఎంఈఎస్‌ఏ) ఎన్నికలు గురువారం నిర్వహించా రు. గౌరవ అధ్యక్షుడిగా అస్లం బిన్ మోసిన్, అ ధ్యక్షుడిగా మహమ్మద్ అశ్వఖ్ అహ్మద్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మహమ్మద్ సర్దార్, అసోసియేటెడ్ ప్రెసిడెంట్ మహమ్మద్ అబ్దుల్ మాలిక్, ప్రధాన కార్యదర్శిగా సయ్యద్ మాజిద్, కోశాధికారిగా మహమ్మద్ అబ్దుల్లా, వైస్ ప్రెసిడెంట్‌గా షేక్ ఆరిఫ్, నిజామొద్దీన్, జాన్ విల్సన్, సయ్య ద్ హైదర్, జాయింట్ సెక్రటరీగా మ్మహమ్మద్ సైఫ్ అలీ, బాబాలు ఎన్నికయ్యారు.

మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలి

- చేపల వేటపై శిక్షణ ఇచ్చిన అధికారులు



ఎస్సారెస్పీ బ్యాక్ వాటర్ వద్ద మత్స్యకారులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

డొంకేశ్వర్(ఆర్మూర్): శ్రీరాంసాగర్ ప్రాజెక్టు బ్యాక్ వాటర్‌లో చేపల వేటకు వెళ్లే మత్స్యకారులు ప్రమాదాలకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని జిల్లా మత్స్యశాఖ అధికారి రాజనర్సయ్య అన్నారు. జాతీయ మత్స్య అభివృద్ధి బోర్డు, జిల్లా మత్స్య శాఖ సంయుక్త ఆధ్వర్యంలో డొంకేశ్వర్ మండల కేంద్రంలోని మత్స్యకారులకు గురువారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా రైతు వేదికలో పలు సూచనలు చేసిన అనంతరం ఎస్సారెస్పీ బ్యాక్ వాటర్ ప్రాంతంలో మత్స్యకారులకు ప్రాణ రక్షణ నైపుణ్యాలపై శిక్షణ ఇచ్చారు. చేపల వేటకు వెళ్లిన సమయంలో లైఫ్ జాకెట్లు తప్పకుండా ధరించాలని సూచించారు. ఒకవేళ ప్రమాదాలకు గురైతే వెంటనే ప్రథమ చికిత్స తీసుకోవాలన్నారు. తోటి మత్స్యకారుడిని కాపాడే సమయంలో రెస్క్యూ పరికరాలు తప్పక ధరించాలని, నీటిలో సాహసం చేయొద్దని సూచించారు. ప్రమాదవశాత్తు మత్స్యకారుడు మరణిస్తే బాధిత కుటుంబానికి బీమా వర్తిస్తుందని తెలిపారు. నీటిలో మాక్‌డ్రిల్ ద్వారా మత్స్యకారులకు శిక్షణ అందించారు. ఇందులో జాతీయ మత్స్య అభివృద్ధి బోర్డు అధికారి భార్గవి, మత్స్యకార సంఘ నాయకులు శ్రీనివాస్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలపై పోరాడే వారిదే ఎర్ర జెండా

- సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పశ్య పద్మ




మాట్లాడుతున్న సీపీఐ నాయకులు

ఆర్మూర్: ప్రజా సమస్యలపై పోరాడే వారిదే ఎర్ర జెండా అని, సీపీఐ అలుపెరగని పోరాటాలు చేస్తోందని పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పశ్య పద్మ పేర్కొన్నారు. ఆర్మూర్ పట్టణంలోని ప్రెస్ క్లబ్‌లో గురువారం ఆమె మాట్లాడారు. కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రధాని నరేంద్ర మోదీ మతోన్మాద శక్తులను ప్రేరేపిస్తున్నారని ఆరోపించారు. ఆయన మోసపూరిత వాగ్దానాలు చేసి దేశ ప్రజలను నమ్మించి మోసం చేశారన్నారు. ప్రాణ త్యాగాలతో కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని మాజీ సీఎం కేసీఆర్ అప్పుల కుప్పగా మార్చి పోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంత కు ముందు సీపీఐ నాయకులు కంజర భూమయ్య, పి.సుధాకర్, ఆరే పల్లి సాయిలు మాట్లాడుతూ.. ఆర్మూర్ పట్టణ కౌన్సిలర్లు అవిశ్వాసం అంటూ గ్రూప్ తగాదాలతోనే కాలం గడిపేస్తూ సమస్యలను గాలికి వదిలేశారని ఆరోపించారు.

సీపీఐలో చేరికలు..

సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పశ్య పద్మ ఆధ్వర్యంలో పచ్చల నడుకుడ గ్రామానికి చెందిన లక్ష్మి, నర్సయ్య, లక్ష్మణ్, శ్రీనివాస్, నరేష్, సత్యనారాయణ గౌడ్, నరేందర్, తదితరులు పార్టీలో చేరారు.

ముస్లింలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారు



ధర్నా కొనసాగిస్తున్న ముస్లిం మైనార్టీలు

ఆర్మూర్: ఆర్మూర్ మున్సిపాలిటీలో చైర్ పర్సన్ పండిత్ వినీతపై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గినట్లు అధికారులు ప్రకటించినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం వైస్ చైర్మన్ షేక్ మున్నుకు ఇన్‌చార్జి చైర్ పర్సన్ బాధ్యతలు ఇవ్వకుండా, చైర్ పర్సన్ ఎన్నికకు నోటిఫికేషన్ ఇవ్వకుండా ముస్లిం మైనార్టీలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తోందని ముస్లిం నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అంబేడ్కర్ చౌరస్తాలో చేపట్టిన ధర్నా గురువారం సైతం కొనసాగించారు. ముస్లిం కమిటీ పెద్దలు దీక్షలో ఉన్నవారికి పూల దండలు వేసి రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. కౌన్సిలర్లు ఇంతియాజ్ హుస్సేన్, అబ్దుల్ రహమాన్, అతిఖ్ ఉద్దీన్, ఫయాజ్, మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

మద్యం సేవించి వాహనాలు నడపొద్దు



ఆర్మూర్‌టౌన్: వాహనదారులు మద్యం సేవించి వాహనాలను నడిపి ప్రమాదాలకు గురికావద్దని ఎంవీఐ వెంకటస్వామి సూచించారు. పట్టణంలో జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా ప్రచార(రోడ్డు భద్రత వారోత్సవాల)ఆటోను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతిఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రయాణం చేయాలన్నారు. హెల్మెట్ లేకుండా, ఫోన్‌లో మాట్లాడుతూ వాహనాలు నడపవద్దని సూచించారు. కారు నడిపించే వారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని, మైనర్లకు వాహనాలు ఇవ్వద్దన్నారు.

దత్తాత్రేయ బ్రహ్మోత్సవాలు ప్రారంభం



నందిపేట్ (ఆర్మూర్): మల్లారంలో దత్తాత్రేయ బ్రహ్మోత్సవాలు గురువారం ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాలు ఈనెల 8 వరకు జరుగుతాయని ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు. ప్రతిరోజు పారాయణం యజ్ఞం సత్యనారాయణ వ్రతాలు నిర్వహిస్తారని, చివరి రోజు యాగం, పూర్ణాహుతి, అన్నదానం కార్యక్రమం చేపట్టనున్నట్లు సభ్యులు చెప్పారు.

సినిమాలు తెలుగు/హిందీ/ఇంగ్లీష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

స్క్రీన్-1 –	గుంటూరు కారం (తెలుగు) - 12.30, 7.00, 10.20
	నా సామిరంగ (తెలుగు) - 3.50
స్క్రీన్-2 –	ఫైటర్ (హిందీ) 3డీ - 11.15, 2.50, 6.25, 10.00
స్క్రీన్-3 –	హనుమాన్ (తెలుగు)- 11.20, 2.40, 6.00, 9.20
స్క్రీన్-4 –	కెప్టెన్ మిల్లర్ (తెలుగు) - 12.50, 4.00, 10.30
	హనుమాన్ (తెలుగు) - 7.10

వ్యాపారులు సిండికేట్ కాకుండా చర్యలు తీసుకోవాలి



మాట్లాడుతున్న రైతు నాయకుడు

బాల్కొండ: ఎర్ర జొన్న వ్యాపారులు సిండికేట్ కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఉమ్మడి నిజామబాద్ జిల్లా రైతు ఉద్యమ సమితి అధ్యక్షుడు బుల్లెట్ రాంరెడ్డి డిమాండ్ చేశారు. గురువారం ముప్కాల్ మండలం రెంజర్లలో ఆయన మాట్లాడారు. ఆరుగాలం శ్రమించి సాగుచేసిన ఎర్ర జొన్న పంటను కొనుగోలు చేయటానికి వ్యాపారులు సిండికేట్ అయ్యే ప్రమాదం ఉందన్నారు. క్వింటాలుకు రూ.5 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వ్యాపారులపై నిఘా పెట్టాలన్నారు. రాజేశ్వర్, గడ్డం శ్రీనివాస్, చిన్నారెడ్డి పాల్గొన్నారు.

సమాచారం పొందడం ప్రతి ఒక్కరి హక్కు



పెర్కిట్(ఆర్మూర్): ప్రభుత్వ శాఖల నుంచి సమాచారం కోరడం ప్రతి ఒక్కరి హక్కని సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది గటడి ఆనంద్ అన్నారు. మగ్గిడి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులకు సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆనంద్ మాట్లాడుతూ.. ప్రభుత్వ శాఖల్లో అవినీతిని రూపుమాపడానికి సమాచార హక్కు చట్టం ఆయుధంగా పని చేస్తుందన్నారు. అనంతరం ఎలా సమాచారం కోరాలో విద్యార్థులకు తెలియజేశారు. హెచ్ఎం హరిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వెదజల్లే పద్ధతి వరి సాగుతో లాభాలు



చిట్టాపూర్‌లో వరి పంటను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారి

బాల్కొండ: వెదజల్లే పద్ధతి వరి సాగుతో అధిక లాభాలు ఉంటాయని బాల్కొండ వ్యవసాయ అధి కారి మహేందర్‌రెడ్డి అన్నారు. గురువారం చిట్టాపూర్‌లో వెదజల్లె పద్ధతిలో సాగు చేసిన పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వెదజల్లే పద్ధతిలో కూలీల కొరతను అధిగమించవచ్చన్నారు. నారు మడి యాజమాన్యం, నాట్లు వేయటానికి అవసరమ్యే ఖర్చులు సుమారుగా ఐదు నుంచి రూ.8 వేలు ఆదా చేసుకోవచ్చన్నారు. 10 కిలోల విత్తనం ఎకరానికి సరిపోతుందని, ఈ పద్ధతిలో సాగు చేసిన వరి 10 నుంచి 15 రోజులుగా ముందుగా వస్తుందన్నారు. ఏఈవో నిహారిక పాల్గొన్నారు.